# కలకండ పలుకులు

## శ్రీ సాయి కథలు



ఓలేటి శ్రీనివాసభాను

⌘

**ఓలేటి శ్రీనివాసభాను** 1953 మే 6న పార్వతీపురంలో జన్మించారు. పార్వతీపురం, బొబ్బిలి, విశాఖపట్నంలలో చదివి ఆంధ్ర విశ్వవిద్యాలయంలో ఎమ్.కామ్ చేశారు. దక్షిణ మధ్య రైల్వేలో సీనియర్ ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్‌గా పని చేశారు. చిన్ననాటి నుంచి వివిధ సాహితీప్రక్రియల పట్ల మమకారం పెంచుకున్న వీరు పదిహేనో ఏటనే కథలు రాయటం ప్రారంభించారు. వివిధ వార, మాస పత్రికల్లో వీరి కథలూ, కవితలూ, వ్యాసాలూ వెలువడ్డాయి. ఆంధ్రజ్యోతి ఆదివారం, ఈనాడు ఆదివారం, ఆంధ్రభూమి ఆదివారం, నవ్య వీక్లీ, సితార సంచికలకు ఫ్రీలాన్సర్‌గా అనేక శీర్షికలూ, వ్యాసాలూ, ముఖచిత్ర కథనాలూ, ధారావాహికలూ వీరు అందించారు. ఈనాడు ఆదివారంలో ప్రాచుర్యం పొందిన 'ఇదికథ కాదు' శీర్షికను, 'తేజస్వి' కలం పేరుతో దశాబ్దకాలంపైగా నిర్వహించారు. వివిధ ఛానెల్స్ కోసం రచనలు చేశారు, నృత్య రూపకాల్ని రాశారు. ఆకాశవాణి, దూరదర్శన్‌లలో వీరి రూపకాలూ, పాటలు ప్రసారమయ్యాయి. ఇంగ్లిష్, కన్నడ, హిందీ భాషల ధారావాహికలకు డబ్బింగ్ రచన చేశారు. నవ్య వీక్లీలో పాఠకాదరణ పొందిన వీరి 'పొగబండి కథలు' పుస్తకంగా వెలువడి 'తురగా కృష్ణమోహనరావు పురస్కారం-2010' అందుకొంది. అదే పత్రికలో వెలువడిన 'వెండితెర వరప్రసాదం - ఎల్వీ ప్రసాద్', 'అనురాగమూర్తులు', 'చేతవెన్నెముద్ద' పుస్తకరూపంలో వెలువడనున్నాయి.

⌘

# మా మాట

తెలుగు సినిమాకి సంబంధించిన పుస్తక ప్రచురణకు సరికొత్త ఒరవడిని నెలకొల్పిన సంస్థగా మీ అభిమానాన్నీ, ఆదరణనూ పొందిన క్రియేటివ్ లింక్స్ పబ్లికేషన్స్ శ్రీ ఓలేటి శ్రీనివాసభాను గారి 'పాగబండి కథలు' పుస్తకాన్ని 2010లో వెలువరించడం ద్వారా తెలుగు కథా సాహిత్య ప్రచురణలోకి తొలిసారిగా అడుగు పెట్టింది. మూడేళ్ళ తర్వాత మళ్ళీ కథల సంపుటిని మీకందించే అకాశాం మాకు లభించింది. సాయితత్త్వం లోని సేవాదృక్పథాన్నీ, ఆధ్యాత్మిక విస్తృతినీ, మానవీయ విలువల్నీ ప్రతిబింబించే ఈ కథలు నిజంగా కలకండ పలుకులే! మనసుకు శాంతినీ, మనిషికి విశ్రాంతినీ అందించే ఈ గాథలు లోగడ 'నవ్య' వీక్లీలో ధారావాహికంగా వెలువడినప్పుడు ఎందరో ప్రశంసించారు. పుస్తక రూపంలో తీసుకురావాలని ప్రోత్సహించారు. ఫలితంగా నేడు ఇది మీ చేతుల్లో ఉంది. క్రియేటివ్ లింక్స్ పబ్లికేషన్స్ చేపట్టే ప్రతీ ప్రయత్నానికీ వెన్నుదన్నుగా నిలిచేవారెందరో ఉన్నారు. వారందరి సహాయ, సహకారాలకు మరోసారి వినమ్రపూర్వకంగా కృతజ్ఞతలు తెలియజేస్తూ, భవిష్యత్తులోనూ ఇలాంటి మంచి పుస్తకాల్ని మీకందించే శక్తి సామర్థ్యాల్నీ, సదవకాశాల్నీ అనుగ్రహించాలని శ్రీ సాయి సద్గురువును వేడుకొంటూ....

హైదరాబాద్ **మాటూరి సూరిబాబు**

01.03.2013 క్రియేటివ్ లింక్స్ పబ్లికేషన్స్

# కలకండ పలుకులు

## శ్రీ సాయి కథలు

ఓలేటి శ్రీనివాసభాను

క్రియేటివ్ లింక్స్ పబ్లికేషన్స్

1-8-725/ఎ/1, 103 సి,

బాలాజీ భాగ్యనగర్ అపార్ట్‌మెంట్స్,

నల్లకుంట, హైదరాబాద్ - 500 044.

మొబైల్ నం.98480 65658, 98485 06964

**KALAKANDA PALUKULU**
Sri Sai Kathalu

---

*Voleti Srinivasa Bhanu*


| | | |
|---|---|---|
| (C) | : | Author |
| First Edition | : | March, 2013 |
| Price | : | Rs. **150/-** |
| Author's Address | : | **Voleti Srinivasa Bhanu**<br>337-B, Phase-II,<br>Janapriya Arcadia,<br>Kowkur, Secunderabad - 500 010<br>Mobile: 94405 67151<br>voletibhanu@gmail.com |
| Published by | : | **Creative Links Publications**<br>1-8-725/A/1, 103 C,<br>Balaji Bhagyanagar Apartments,<br>Nallakunta, Hyderabad - 500 044<br>Mobile: 98480 65658, 98485 06964 |
| Cover designed by | : | **Pemmaraju Ravikishore** |
| DTP | : | **Kommoori Prasad** |
| Layout design | : | **Talla Srikanth** |
| Printed at | : | **Karshak Art Printers**<br>Vidyanagar, Hyderabad-500044. |
| For copies | : | **Vishalandhra Book House**<br>(all branches)<br>**Navodaya Book House**<br>**Telugu Book House**<br>**Creative Links Publications** |

నన్ను ప్రేమించి...

నా పురోగమనాన్ని ఆకాంక్షించి...

అంతులేని అనురాగాన్నీ, ఆప్యాయతనీ నాపై కురిపించి... ప్రోత్సహించి...

దివ్యలోకాల నుంచి అనుక్షణం ఆశీస్సులందించే

నా అన్నయ్యలు -



బంతిబాబు



బుచ్చిబాబు



బాసుబాబు



నాగుబాబు

- వీరి దివ్యస్మృతికి...

# కృతజ్ఞతలు

సంప్రదాయాల సంకుచిత పరిధిని అధిగమించి, మతాలకు అతీతమైన ఆధ్యాత్మిక విలువల్ని ప్రేమించి, ఆచరణే బోధనగా నడయాడిన అవతారమూర్తి సాయినాథుడు. ఆయన నీడలోకి ఎందరో వచ్చారు. ఆ అడుగుజాడల్ని కళ్ళకద్దుకొన్నారు. ఆధ్యాత్మికమైన అనుభూతుల్ని చవి చూశారు. ఓ సందర్భంలో బాబాయే స్వయంగా చెప్పినట్లుగా అవన్నీ 'కలకండ పలుకులు!' ఆస్వాదిస్తున్న కొద్దీ ఆత్మానుగతమవుతాయి. వాటిలో కథాకథన శైలికి ఒదిగే కొన్నింటికి అక్షర రూపాన్నిచ్చి ఈ సంపుటిలో ఉంచాను. హేమాద్‌పంత్ (అణ్ణాసాహెబ్ దాబోళ్కర్), బి.వి.నరసింహ స్వామి, బాపట్ల హనుమంతరావు, ఎక్కిరాల భరద్వాజగార్ల రచనలు ఆధారం చేసుకొని, అవసరం మేరకు కథారూపం కల్పించి, ఈ 'కలకండ పలుకులు' సాయిప్రసాదంగా మీ ముందుంచాను.

ఇందుకు-

దారిచూపిన డా॥ చాగంటి రామారావు గారికీ, ప్రోత్సహించిన శ్రీకృష్ణావఝుల రాజేంద్రప్రసాద్ గారికీ...

వీటిలో కొన్నిటిని ప్రచురించిన 'సాయివారథి' పత్రికా నిర్వాహకులు, 'వారధి అడ్వర్టయిజర్స్' అధినేత శ్రీ చిలకలపూడి వేంకట ప్రసాదరావు గారికీ, అన్నిటినీ ప్రచురించి అశేష ప్రాచుర్యాన్ని కల్పించిన 'నవ్య' వీక్లీ సంపాదకులు శ్రీ ఎ.ఎన్. జగన్నాథశర్మ గారికీ...

వీటిని పుస్తకరూపంలో తీసుకురావలసిందిగా ప్రోత్సహించిన ఆత్మీయ మిత్రుడు శ్రీ వి.ఎస్.కె.చక్రవర్తికీ (డెస్క్ ఇన్‌ఛార్జ్ 'ఈనాడు సినిమా', 'సితార'), శ్రీ పంచకర్ల రమేశ్‌కూ, "ఇదిగో మేమున్నాం..." అంటూ ఆర్థికంగా చేయూత నందించిన శ్రీ కూండ్రపు శేఖర్‌బాబుకూ (బిక్కవోలు), గుంటూరు జిల్లా బ్రాహ్మణ పల్లిలోని శ్రీ సాయిమందిరం ధర్మకర్తలకూ, ఆర్.ఎస్.బ్రదర్స్ యాజమాన్యానికీ...

ముఖచిత్రాన్ని తీర్చిదిద్దిన ప్రియమిత్రులు, సదా నా మేలును కోరే సహృదయులు శ్రీ పెమ్మరాజు రవికిశోర్ (చీఫ్ ఆర్టిస్ట్ - ఈనాడు) గారికీ...

అనుక్షణం నా అభ్యున్నతిని ఆశిస్తూ అన్ని విధాలుగా ప్రోత్సహించే 'క్రియేటివ్ లింక్స్' - మాటూరి సూరిబాబు, తాళ్ళ శ్రీకాంత్ గార్లకు...

నా హృదయపూర్వక కృతజ్ఞతలు!

**ఓలేటి శ్రీనివాసభాను**

# కథా క్రమం


| | | |
|---|---|---|
| 1. | అయిదు లడ్లు | 9 |
| 2. | వాతాంసి జీర్ణాని... | 12 |
| 3. | ఆఖరి లోకల్ ట్రైన్ | 15 |
| 4. | బ్రహ్మమొక్కటే | 19 |
| 5. | పలికేది నేనైనా... | 24 |
| 6. | ఆనతి నీయరా... | 29 |
| 7. | బుజ్జి మేక... బుజ్జిమేక | 34 |
| 8. | చదవడానికెందుకురా తొందరా... | 38 |
| 9. | నిష్కృతి | 43 |
| 10. | ఎవరివో... నీవెవరివో! | 47 |
| 11. | సహజ ప్రకృతి | 52 |
| 12. | నావైపు చూస్తే.... నీవైపు చూస్తా | 56 |
| 13. | పాద నమస్కారం | 61 |
| 14. | అంతర్యామి | 66 |
| 15. | నిధి చాలా సుఖమా? | 71 |
| 16. | భళి భళి భళి భళి దేవా.... బాగున్నదయా నీ మాయా... | 75 |
| 17. | నిను చూడక నేనుండలేను... | 80 |
| 18. | అంకితం... నీకే అంకితం... | 85 |
| 19. | అంకురం | 90 |
| 20. | నను పాలింపగ నడచి వచ్చితివా... | 93 |
| 21. | బోర్లించిన కుండ | 97 |
| 22. | అరచేతిలో ద్రాక్షపళ్లు | 101 |
| 23. | ఆ ఇల్లు నాది | 106 |
| 24. | వాన వెలిసింది | 110 |

| | | |
|---|---|---|
| 25. | భంభం భోలే... | 114 |
| 26. | నేడే కనుగొంటినీ... | 119 |
| 27. | హర హర గంగే... హర హర గంగే... | 123 |
| 28. | ఎర్రా ఎర్రని చీర... ఎంచక్కని చీర! | 129 |
| 29. | ఏమిటీ రహస్యం? స్వామీ ఏమిటీ విచిత్రం? | 134 |
| 30. | ఆ నామం అమృతోపమానం | 139 |
| 31. | కార్తీక చంద్రికలు | 143 |
| 32. | ఓహో మోహనరూపా... | 147 |
| 33. | ఏమివ్వనూ నీకేమివ్వనూ... | 151 |
| 34. | నేనున్నా... నేనున్నానూ... | 156 |
| 35. | జేబులో బొమ్మ | 161 |
| 36. | దేవుడి ఆకలి | 167 |
| 37. | ఏకాదశి | 171 |
| 38. | అన్నీ ఆయనే చూసుకొంటాడు | 176 |
| 39. | జ్ఞాపిక | 180 |
| 40. | ఎంతెంత దయ నీది ఓ సాయీ... | 184 |
| 41. | భవతి భిక్షాం దేహి... | 188 |
| 42. | నగదు బేరం... | 192 |
| 43. | భగవంతుడి ఓటమి | 197 |
| 44. | రూపం ఏదైనా... దూరం ఎంతైనా... | 201 |
| 45. | ఖవాలీ | 207 |
| 46. | సిత్రాలు సేయరో శివుడో... శివుడా... | 213 |
| 47. | అంచనా | 217 |
| 48. | మంత్రోపదేశం | 222 |


⌘

# అయిదు లడ్లు

"భయం లేదు. మనం షిర్డీ వెళ్తున్నాం. పోలీసులు అక్కడికి రాలేరు" పుణే రైల్వేస్టేషన్‌లో మారువేషంలో ఉన్న కపర్దే అన్నాడు.

"షిర్డీకి రాలేరు. సరే... కానీ ముందీ ఫ్లాట్‌ఫారం దాటాలి. కోపర్‌గాం బండి పట్టుకోవాలి. అక్కడ కూడా పోలీసుల కళ్లు గప్పి షిర్డీ చేరుకోవాలి. అప్పటికి గానీ గండం గట్టెక్కదు" అన్నాడు కపర్దేతో పాటు మారువేషంలో ఉన్న కృష్ణారావు జగదీశ్వర్ భీష్మ.

వాళ్లిద్దరూ లోకమాన్య బాలగంగాధర్‌తిలక్‌గారికి రెండు భుజాలు. స్వాతంత్ర్య పోరాటంలో పాల్గొని, తెల్లదొరల శాసనం కళ్లు గప్పి, అజ్ఞాతంగా ఉద్యమాన్ని నడిపిస్తున్నారు. అప్పటి బొంబాయి ప్రావెన్స్ పోలీసులు కపర్దే, భీష్మల కోసం తెగ గాలిస్తున్న రోజులవి.

కపర్దే అమరావతిలో పేరు మోసిన న్యాయవాది. భీష్మ పుణేలో ఉద్యమగీతాలు రాస్తూ, పాడుతూ ప్రజల్ని చైతన్యవంతులుగా చేస్తున్న కళాకారుడు. పోలీసుల గాలింపు ఎక్కువ కావడంతో కపర్దే తన మిత్రుడు భీష్మను వెంట బెట్టుకుని షిర్డీలో తలదాచుకోవాలని బయల్దేరాడు.

"షిర్డీలో సాయిబాబా అనే యోగి పుంగవుడి దర్శనం చేసుకొన్నాను. బాలగంగాధర్ తిలక్ కూడా వారి ఆశీస్సులు తీసుకున్నారు. నిన్ను కూడా వారి దగ్గరకు తీసుకు వెళ్లాలనుకుంటున్నాను. బాబా మనలాంటి స్వాతంత్ర్య యోధులకు ఆశ్రయమిస్తున్నారు. నువ్వు ఒకసారి దర్శనం చేసుకుంటే చాలు. నీ జీవితం ధన్యమవుతుంది. మన ఉద్యమం విజయవంతమవుతుంది" అంతకు ముందు రోజు రాత్రి పుణేలోని భీష్మ ఇంట్లోకి అడుగుపెడుతూ కపర్దే అన్నమాటలివి.

ఆ రాత్రి భీష్మకు ఓ కల వచ్చింది. ఎవరో సాధువు. తిరునామాలు ధరించి ధగధగా వెలిగిపోతున్నాడు. భీష్మవైపు సూటిగా చూస్తూ 'జై సచ్చిదానంద' అంటూ చెయ్యి పైకెత్తి ఆశీర్వదిస్తూ మంత్రోపదేశం చేశాడు. స్వాతంత్ర్య సమరంలో అతివాదిగా దూకుడు ప్రదర్శిస్తున్న భీష్మ ఆధ్యాత్మిక మార్గాన్ని అంటిపెట్టుకున్న వ్యక్తి. అందువల్ల

అలాంటి కలలు అతనికి అప్పుడప్పుడు రావడం మామూలే. పైగా అతను భావుకుడు. రామభక్తుడు. స్వాతంత్ర్య సమర గీతాలతో పాటు మరాఠీలో 'రామాఖ్యానం' అనే గ్రంథాన్ని రాశాడు.

కోర్టులు, పోలీసులు, అజ్ఞాత జీవితాలతో అశాంతికి గురయిన భీష్మకి కపర్దే వెంట షిర్డీ ప్రయాణం ఊరటనిచ్చింది. తెల్లవారుజామున కోపర్‌గాం వెళ్లే బండికోసం సహచరులిద్దరూ పుణే స్టేషన్‌కి వచ్చారు. తలపాగాలు చుట్టుకొని, కంబళీలు వేసుకొని, మరాఠా రైతుల వేషంలో పోలీసుల్ని తప్పించుకొని పొగబండి ఎక్కారు.

ఆ ఇద్దరినీ కోపర్‌గాం చేర్చి, తనకేమీ తెలీనట్లు బండి వెళ్లిపోయింది.

★★★

ద్వారకమాయిలోని ధునిలో కట్టెల్ని సవరిస్తున్న సాయి కపర్దేను చూశారు.

"బాపూ... బాగున్నావా?" అని పలకరించి, అతని పక్కనే ఉన్న భీష్మ వైపు నవ్వుతూ – 'జై సచ్చిదానంద' అన్నారు.

భీష్మ ఒళ్లు ఝల్లుమంది. కల గుర్తుకొచ్చింది. తిరునామాలు ధరించిన సాధువు చెయ్యి పైకెత్తి 'జై సచ్చిదానంద' అని చేసిన మంత్రోపదేశం గుర్తుకొచ్చింది. భావోద్వేగంతో కళ్లలో నీరు చిప్పిల్లింది. దృశ్యం మసక బారింది. గొంతు వణికి, మాట తడబడింది. అప్రయత్నంగా చేతులు జోడించి, శరీరం వింజామరలాగా ముందుకు వంగింది. అతని మసకబారిన కళ్లకు నేల మీద రెండు ఎర్ర కలువలు కనిపించాయి. అవి బాబా పాదాలని భీష్మ గ్రహించేలోగా అశ్రుధారలు స్వామి పాదాల్ని అభిషేకించాయి.

"అల్లా భలా కరేగా! బాపూ నాకు అయిదు... అయిదంటే అయిదు లడ్లు కావాలి" భీష్మ నుదిటిపై విబూదిని పెడుతూ అన్నారు బాబా...

★★★

ఆ రాత్రి బసలో అందరూ నిద్రపోతున్నారు. భీష్మకి నిద్ర పట్టటం లేదు. బాబా కోరిన లడ్లు మిఠాయి దుకాణంలోనివి కావని భీష్మ మనసు చెబుతోంది. భక్తి, వైరాగ్యం మేళవించిన అయిదు గీతాలే బాబా కోరిన మిఠాయిలని కవి హృదయం చెబుతోంది.

పక్క మీంచి లేచాడు భీష్మ.

వరండాలోకి వచ్చాడు.

ఉగాదికీ, శ్రీరామనవమికీ నడుమ వసంత నవరాత్రుల రోజులు.

ఎక్కడి నుంచో మామిడి పిందెల వాసన... లెండి తోట నుంచి చల్లనిగాలి... శూన్యంలో, గిరికీలు కొడుతూ వరండాలో నిల్చున్న భీష్మను పలకరిస్తూ ద్వారకమాయికి ప్రదక్షిణ చేసేందుకు వెళ్లిపోయింది.

ఎదురుగా గురుస్థానం వేపచెట్టు మీద గూళ్లలోని పక్షులు నిద్ర లేస్తున్నాయి.

రాత్రంతా బాబా కోరిన అయిదు లడ్లు గురించే ఆలోచిస్తున్న భీష్మకు దూరంగా ఆకాశపు అంచుల్లో కుంకుమ పూలు ఆరబోసిన దృశ్యం కనిపించింది.

భీష్మలోని భావుకుడు నిద్రలేచాడు.

భక్తుడికి తోడయ్యాడు.

మరాఠీలో మాత్రా ఛందస్సులో మనోహరమైన కవిత భీష్మ నోట ఆశువుగా మొదలయింది.

**"ప్రభాత సమయీ నభా శుభరవీ ప్రభా ఫాకలీ**
**స్మరే గురు పదా అశా సమయిత్యా ఛళే నా కలీ!**
**హ్మణోని కరజోడు నీ కరు అతా గురు ప్రార్థనా**
**సమర్థగురు సాయినాథ పురవీ మనోవాసనా..."**

అలా మొదలైన ధార ఓ అష్టకంగా, మరో నాలుగు పాటలుగా రూపుదిద్దుకొంది. మొత్తం అయిదు కవితా ఖండికలు... దాసభక్తికీ, పరిపూర్ణ ప్రపత్తికీ ప్రతీకల్లాగా నిలిచిపోయాయి. ఆరో గీతం కోసం భీష్మ ప్రయత్నించాడు. ఆశ్చర్యం! మీట నొక్కితే ఆగిపోయిన యంత్రంలాగా మాట స్తంభించింది. కవిత్వ ప్రవాహం అడుగంటింది. భావాలు పట్టు చిక్కలేదు.

భీష్మకి అర్థమయింది.

బాబా కోరినవి అయిదే!

పంచప్రాణాల్లాంటి ఆ అయిదు కవితల్నీ గుండెలో దాచుకున్నాడు భీష్మ.

వడివడిగా ద్వారకామాయి చేరుకొన్నాడు.

బాబా ముందు చేతులు జోడించి, అనుమతి వేడుకొన్నాడు.

సాయినాథుడు తలపంకించగానే భీష్మ గొంతు ఖంగుమని మోగింది.

తాను రచించిన అయిదు గీతాల్ని బాబా ముందు రాగ భావయుక్తంగా, భక్తిప్రపత్తుల సమన్వితంగా భీష్మ ఆలపించాడు.

"భేష్... నువ్వు సమర్పించిన అయిదు లడ్లూ చాలా రుచిగా ఉన్నాయి" బాబా మెచ్చుకున్నారు. భీష్మను ఆశీర్వదించారు.

ఇది జరిగి నూరేళ్లు పై చిలుకుమాటే!

నాడు భీష్మ సమర్పించిన అయిదు లడ్లూ నేటికీ షిర్డీలో నాలుగు పూటలా వినిపించే హారతి గీతాల్లో భక్తి పరిమళాలను వెదజల్లుతున్నాయి. కృష్ణారావు జగదీశ్వర్ భీష్మ పేరును సాయి సన్నిధిలో అవి శాశ్వతంగా ప్రతిష్ఠించాయి. ⌘

# వాతాంసి జీర్ణాని...

**ఆ**మె శోకాన్ని కాకాసాహెబ్ దీక్షిత్ భరించలేకపోయారు.

ద్వారకమాయి మెట్ల దగ్గర గుండెలు బాదుకొంటోందామె.

ఏడ్చి, ఏడ్చి ఆమె కళ్లల్లో నీళ్లింకిపోయాయి. కళ్ల చుట్టూ నల్లని వలయాలు... ఆశనీ, ఆనందాన్నీ కనుపాపల్లోకి రానివ్వకుండా కాపలాకాస్తున్నాయి. ఆమె బొంగురు గొంతులో బాధ సుళ్లు తిరుగుతోంది. రెండు చేతులూ జోడించి బాబాను అర్థిస్తోంది. ఆయన అన్నీ వింటున్నారు. అవి తనవి కానట్లూ, వాటితో తనకెలాంటి సంబంధమూ లేనట్లూ ధునిలోని అగ్ని శిఖల వైపు చూస్తున్నారు. అలా చూడడంలో అంతిమ సంస్కారమే తదుపరి కార్యక్రమమని ఆ స్త్రీకి బాబా సూచిస్తున్నారు కాబోలు.

ఆమెకి అర్థం కాలేదు. పాము కాటు వల్ల మరణించిన తన కొడుకుని ఎలాగైనా బతికించమంటోంది. ఊదీని అనుగ్రహించి ఊపిరిపొయ్యమంటోంది.

ఆమె ఏకధారగా ఏడవడం... బాబా ఎంత మాత్రం చలించకపోవడం కాకా సాహెబ్ దీక్షిత్‌ను నిలువనీయలేదు. ఓ స్త్రీ మూర్తి హృదయవిదారకంగా ఏడుస్తుంటే ఏమీ పట్టనట్లు కూర్చొన్న బాబాను చూస్తే ఆయనికి ఆశ్చర్యమనిపించింది.

"ఊరుకో తల్లీ... ఊరుకో... కొంచెం ఓపిక పట్టు... బాబాను నేను బతిమాలుకొంటాను" అంటూ ఆ పల్లెటూరి వనితను ఓదార్చారు. ద్వారకమాయి మెట్లెక్కి బాబాను సమీపించారు.

"బాబా... పాము కాటు వల్ల మరణించిన తన కొడుకును బతికించమంటూ ఆ తల్లి రోదిస్తోంది. పరమదయాళువైన మీరు ఎందుకు తాత్సారం చేస్తున్నారు? ఆమె పట్ల దయ చూపండి... బాబుని బతికించండి" అన్నారు దీక్షిత్.

ఏదో ఆలోచిస్తున్న బాబా చివ్వున తల తిప్పారు. దీక్షిత్ ముఖంలోకి చూశారు. "బావూ... ఇది నీకు సంబంధించిన వ్యవహారం కాదు. అనవసరంగా తల దూర్చవద్దు. అడుగుతున్నావు కదా అని చెప్తున్నాను విను. ఈమె కుమారుడి ఆత్మ జీవించే ఉంది. రుణం తీరింది. మరో శరీరాన్ని వెదుక్కుంటూ వెళ్లిపోయింది. ఈ శరీరంతో మంచి పనులు చేసే అవకాశాలు బొత్తిగా లేవు. పనికొచ్చే పనులు చేయాలంటే మరో ఉపాధిని

చూసుకోవాల్సిందే. దానికి మనం అడ్డుపడకూడదు. జరగాల్సిన వాటిని జరగనివ్వాలి. నీ వేడుకోలును మన్నించి నేను అడ్డం పడితే మంచి పనులు చేయాల్సిన కొత్త దేహం మరణిస్తుంది. పాపకార్యాలు చేయించే పాత దేహం బతికొస్తుంది. ఈ రెండింటిలో ఏది మంచిదో ఆలోచించు. నా మౌనానికి కారణం గ్రహించు" అన్నారు.

దీక్షిత్ జ్ఞానోదయమైన శిష్యుడిలా తలవంచుకొన్నారు.

లండన్‌లో బారిస్టర్ చదివి, బొంబాయిలో సొంతంగా న్యాయవాదుల కంపెనీ పెట్టుకొని, సాయి సన్నిధిలో ఇల్లు కట్టుకొని ప్రశాంత జీవితం గడుపుతున్న దీక్షిత్ బాబాకు ఎదురు చెప్పలేకపోయారు. మెట్లు దిగి కిందకి వచ్చారు.

"వెళ్లమ్మా వెళ్లు... చీకటి పడిన తర్వాత అంత్యక్రియలు చెయ్యకూడదంటారు. త్వరగా ఆ పని జరిపించు" అంటూ ఆ మాతృమూర్తిని ఆప్తవాక్యాలతో అనునయించి, ఖర్చులకు కావలసిన పైకాన్ని ఆమెకు అందించి, పంపించివేశారు దీక్షిత్.

ఆ మర్నాడు...

స్నానం చేసి ధ్యానంలో కూర్చొన్న దీక్షిత్‌కి మనసు నిలవడం లేదు. ఒకటే తడబడుతోంది. ఏకాగ్రత కుంటుపడుతోంది. గాలికి చెదిరి, గోడ మీద వేలాడుతున్న సాలెగూడు లాగా ఆలోచనలు ఊగిసలాడుతున్నాయి. శరీరం షిరిడీలోనే ఉన్నా, మనసు మాత్రం బొంబాయిలోని విల్లీపార్లేలో ఉన్న తన ఇంట్లోనే సంచరిస్తోంది.

"వత్సలకి ఎలా ఉందో?"

విషజ్వరంతో బాధపడుతున్న తన కూతురు వత్సల గురించే దీక్షిత్ ఆలోచిస్తున్నాడు.

"బాబాకు మీరెంతో సన్నిహితులు. అతి ముఖ్యమైన ఆంతరంగిక భక్తులు. మరి కన్నకూతురు కోలుకోవాలని బాబాను మీరెందుకు ప్రార్థించడం లేదు? మీరు అడిగితే బాబా కాదంటారా?" అంటూ మిత్రులు దీక్షిత్‌కు సలహా ఇచ్చారు.

బొంబాయిలోని తన వాళ్లంతా తానిక్కడ బాబాను అర్థిస్తున్నాననీ, వత్సలకు త్వరలోనే నయమవుతుందనీ అనుకొంటున్నారు. కానీ తాను మాత్రం బాబాను ఎలాంటి వరాలు కోరుకోలేదు. కన్న కూతురి కోసం ప్రార్థించలేదు.

"అన్నీ తెలిసిన యోగీశ్వరుణ్ని మనం అడుగడుక్కీ కోర్కెలతో, అవసరాలతో విసిగించకూడదు. మన బాగోగులు ఆయనకి తెలుసు. ఇది కష్టం, ఇది సుఖం... అని మనం అనుకుంటాం. కానీ భగవంతుడు మనకి ప్రసాదించేది ఏమైనా మన మేలు కోసమేనని భావించడమే నిజమైన ఆధ్యాత్మికత. ఆ విషయం నేను బాబా సన్నిధిలో తెలుసుకున్నాను. అందుకే మంచి చెడులు ఆయనకే విడిచి పెడుతున్నాను" అన్నారు దీక్షిత్.

**End of Preview.**

**Rest of the book can be read @**

**http://kinige.com/book/Kalakanda+Palukulu**

* * *